శ్రీ మహాగణాధిపతయే నమః      శ్రీ గురుభ్యోనమః      శ్రీ మహాసరస్వత్యైనమః



శ్రీ ప్రణవపీఠ ప్రణవపీఠాధీశులు, అభినవశుక, ప్రవచననిధి,


త్రిభాషామహాసహస్రావధాని

పూజ్య గురువులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురువుల

# అష్టోత్తరశత నామావళి

వద్దిపర్తి కులక్షీర వార్ధిసోమం వివేకినం |

శ్రీవత్సగోత్ర సంజాతం పద్మాకర గురుం భజే ||



శ్రీ గురుచరణారవిందాభ్యాం నమః

1. ఓం శ్రీ అభినవశుకాయ నమః (ఈ కలియుగంలో అష్టాదశ పురాణాలను ప్రవచనాలరూపంలో మనకు అందించిన అభినవశుకులు)
2. ఓం శ్రీ సరస్వతీపుత్రాయ నమః (పాండిత్యంలో సరస్వతీపుత్రునిగా పేరుగాంచిన వారు)
3. ఓం సర్వజనహితాయ నమః (సమస్త ప్రజల హితమును (మంచిని) కోరుకునేవారు)
4. ఓం త్రిభాషాపండితాయ నమః (మూడు భాషలలో (తెలుగు, హింది, సంస్కృతము) పాండిత్యం కలిగినవారు)
5. ఓం సమవర్తయే నమః (అందరినీ ఒకేలా, సమదృష్టితో చూసేవారు (యమధర్మరాజుకి సమవర్తి అని పేరు. ఆయన అందరినీ ఒకేరకంగా చూస్తారు. పూజ్య గురువులు కూడా అటువంటి సమధర్మస్వరూపులైన ధర్మమూర్తులని అంతరార్థం)
6. ఓం సహస్రపద్మబిరుదాంకితాయ నమః (సహస్రపద్మ అనే బిరుదు పొందినవారు)
7. ఓం పౌరాణికసార్వభౌమాయ నమః (ప్రవచనకర్తగా పురాణాలు చెప్పటంలో గొప్పవారు, పౌరాణిక కథలు, పురాణాలు చెప్పటంలో రాజు వంటివారు)
8. ఓం అవధానకోకిలాయ నమః (1995లో అవధానకోకిల అనే బిరుదు పొందినవారు, 2024 నాటికి : 1 త్రిభాషామహాసహస్రావధానం, 22 శతావధానాలు, 1258 అష్టావధానాలు, 8 జంట అవధానాలు చేసినవారు)
9. ఓం భక్తానుగ్రహదాయ నమః (భక్తులను, శిష్యులను అనుగ్రహించేవారు)
10. ఓం వద్దిపర్తి వంశసాగర రత్నాయ నమః (వద్దిపర్తివారి వంశమనే సముద్రం నుండి పుట్టిన రత్నం వంటివారు)
11. ఓం హేలాపురీసంస్థితాయ నమః (హేలాపురి అనగా ఏలూరులో సంస్థితులు (నివసించువారు))
12. ఓం ప్రణవేశ్వర ప్రతిష్ఠితాయ నమః (శ్రీ ప్రణవేశ్వర లింగాన్ని ప్రతిష్ఠించినవారు)
13. ఓం ప్రణవేశ్వరీవరపుత్రాయ నమః (శ్రీ ప్రణవేశ్వరీదేవి యొక్క వరపుత్రులు)
14. ఓం ప్రణవపీఠాధీశ్వరాయ నమః (ఏలూరు శ్రీ ప్రణవపీఠానికి అధీశులు)
15. ఓం మహాలక్ష్మీ మహాసరస్వతీ సమేత లలితాపరమేశ్వరీ దేవతార్చకాయ నమః (శ్రీ ప్రణవపీఠంలో కొలువైన మహాలక్ష్మీ మహాసరస్వతీ సమేత లలితా పరమేశ్వరీదేవిని అర్చించేవారు)
16. ఓం భక్తబంధవే నమః (భక్తులకు బంధువు వంటివారు, భక్తుల మనసు ఎరిగినవారు)
17. ఓం సద్గురవే నమః (సద్గురువు అనగా మన ప్రాపంచిక బాధలన్నింటి నుండి మనల్ని విముక్తి చేసే మహాత్ములు, అటువంటివారు పూజ్య గురువులు)

18. ఓం సన్మార్గదేశికాయ నమః (మనకు మంచిమార్గమును నిర్దేశించేవారు (దేశికుడు అనగా గురువు))
19. ఓం అష్టాదశపురాణప్రవచనపండితాయ నమః (పద్దెనిమిది పురాణాలను మనకు ప్రవచనాల రూపంలో అందించినవారు పూజ్య గురువులు)
20. ఓం అనేక భాగవతసప్తాహ పరాయణాయనమః (భాగవతసప్తాహాలు చేయడమే లక్ష్యంగా కలిగినవారు, 2024 నాటికి 373 భాగవసప్తాహాలను నిర్వహించారు)
21. ఓం శిష్యనిత్యానుగ్రహదాయ నమః (తమ శిష్యులను నిత్యము అనుగ్రహించేవారు)
22. ఓం శతాధిక దేవాలయ ప్రతిష్ఠాపనాచార్యాయ నమః (వందకు పైగా (132) ఆలయములను ప్రతిష్ఠించినవారు)
23. ఓం సర్వకులదేవతారాధకాయ నమః (సర్వకులదేవతలను ఆరాధించేవారు)
24. ఓం హరిహరాభిన్నతత్త్వసందేశకాయ నమః (హరి,హరులు ఒక్కరేనని తత్త్వమును అందించేవారు)
25. ఓం ధారణావేదావధాననిధి బిరుదాంకితాయ నమః ("ధారణావేదావధాననిధి" అనే బిరుదును పొందినవారు (శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానందస్వామివారు ప్రదానం చేసారు))
26. ఓం స్వర్ణకంకణ సత్కరాంచితాయ నమః (స్వర్ణకంకణములను ధరించిన మంచిచేతులు కలిగినవారు)
27. ఓం గజారోహణ సత్కారగ్రహీత్రే నమః (గజారోహణంతో సన్మానించబడిన వారు పూజ్య గురువులు)
28. ఓం సత్యధర్మేశ్వర సేవకాయ నమః (శ్రీ సత్యధర్మేశ్వర లింగానికి సేవకులు)
29. ఓం సరస్వతీకరుణాపాత్రాయ నమః (మహాసరస్వతీదేవి యొక్క కరుణకు నోచుకున్నవారు)
30. ఓం మహాపండితాయ నమః (మహాపండితులు)
31. ఓం అవ్యాజకరుణామూర్తయే నమః (భక్తులపట్ల, శిష్యులపట్ల అవ్యాజకరుణ కలిగినటువంటివారు)
32. ఓం గరుడపురాణానువాదకాయ నమః (గరుడపురాణాన్ని సరళంగా అందరికీ అర్థమయ్యే రీతిలో అనువదించినవారు)
33. ఓం మధురగాత్రసంపన్నాయ నమః (మధురమైన గాత్రమును సంపదగా కలిగినటువంటివారు, అందమైన శరీరం కలిగిన వారు. గాత్రము అనగా శరీరము మరియు కంఠము)
34. ఓం కరుణామూర్తయే నమః (కరుణాస్వరూపులు)
35. ఓం పరమభక్తితత్పరాయనమః (పరమభక్తి కలిగినటువంటివారు)
36. ఓం అవధాన తత్పరాయ నమః (అవధానాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నవారు)
37. ఓం సమర్థసద్గురవే నమః (శిష్యులకు ఆధ్యాత్మికమార్గాన్ని నిర్దేశించేటటువంటి సమర్థసద్గురువులు)
38. ఓం స్వాభావిక కరుణామూర్తయే నమః (కరుణాస్వభావము కలిగినటువంటివారు)
39. ఓం పురాణపురుషాయ నమః (పురాణపురుషులు)
40. ఓం పరమగురవే నమః (గొప్పగురువు)
41. ఓం సర్వాభీష్టఫలప్రదాయ నమః (మన యొక్క అన్ని కోరికలను ఫలించేలా అనుగ్రహించేవారు)
42. ఓం ప్రాతః స్మరణీయాయ నమః (నిత్యము ప్రాతఃకాలములో మనము స్మరించుకోవలసినవారు)
43. ఓం సకలపురాణధారణాధురీణాయ నమః (అత్యద్భుతమైన ధారణాశక్తి కలిగినటువంటివారు)
44. ఓం పరమజ్ఞానినే నమః (అత్యున్నతమైన జ్ఞానము కలిగినటువంటివారు)
45. ఓం అద్భుతప్రవక్త్రే నమః (అద్భుతంగా పురాణప్రవచనములు చేసేవారు)
46. ఓం పండితపోషకాయ నమః (పండితులను పోషించేవారు, పండితులకు అండగా ఉండేవారు)
47. ఓం మంత్రోపదేశ నిరతాయ నమః (నిరంతరం మంత్రోపదేశాన్ని చేసేవారు)
48. ఓం పాదయాత్రాధురీణాయ నమః (పుణ్యక్షేత్రాలకు ఎన్నో పాదయాత్రలు చేసినవారు)
49. ఓం స్వయంప్రకాశాయ నమః (సూర్యునిలా స్వయంప్రకాశకులు)

50. ఓం సర్వజనప్రియాయ నమః (సర్వజనులకు ప్రియమైనటువంటివారు)

51. ఓం భక్తజనవత్సలాయ నమః (భక్తజనులపై వాత్సల్యం కలవారు)

52. ఓం ప్రసన్నవదనాయ నమః (ఎల్లప్పుడూ ప్రసన్నమైన ముఖంతో ఉండేవారు)

53. ఓం ధర్మజ్ఞాయ నమః (ధర్మమును ఎఱిగినవారు)

54. ఓం ధర్మపథనిర్దేశితాయ నమః (మనకు ధర్మమార్గాన్ని నిర్దేశించేవారు, మనం ధర్మమార్గంలో నడిచేటట్లుగా చూసేవారు)

55. ఓం జ్ఞానవందితాయ నమః (జ్ఞానులచే నమస్కరింపబడేవారు)

56. ఓం దీనబాంధవాయ నమః (దీనులకు బంధువు)

57. ఓం దీనజనపోషకాయ నమః (దీనజనులను పోషించేవారు)

58. ఓం శ్రీహనుమద్వైభవ కావ్యకవయే నమః (శ్రీహనుమద్వైభవ కావ్యాన్ని రచించిన కవి)

59. ఓం సర్వజనామోదితాయ నమః (సర్వజనులచే ఆమోదించబడినవారు)

60. ఓం సప్తఖండ అవధాన సార్వభౌమాయనమః (సప్తఖండాలలో అవధానాలను చేసి 3 ప్రపంచరికార్డులను నెలకొల్పి విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగు సంఘాలచే "సప్తఖండ అవధాన సార్వభౌమ" అన్న బిరుదును పొందినవారు)

61. ఓం సకలసద్గుణభూషితాయ నమః (సకల సద్గుణములనే ఆభరణములతో నిండినవారు.)

62. ఓం శిష్యోద్ధారకాయ నమః (శిష్యులను ఉద్ధరించేవారు)

63. ఓం సుజనామోదితాయ నమః (సుజనులచేత ఆమోదింపబడినవారు)

64. ఓం ధర్మరక్షకాయ నమః (ధర్మాన్ని పరిరక్షించేవారు)

65. ఓం శ్రీ లలితా సహస్రనామభాష్యకృతే నమః (శ్రీ లలితాసహస్రనామ భాష్యాన్ని (అర్థాన్ని) మంత్రప్రయోగం, ఫలితములతో సహా రచించినవారు)

66. ఓం అపారదయాసింధవే నమః (అపారమైన దయకు సముద్రంవంటివారు)

67. ఓం బిల్వవన పోషకాయ నమః (ఏలూరులోని శ్రీప్రణవపీఠంలో బిల్వవనాన్ని పోషించువారు)

68. ఓం నిత్యవ్రతదీక్షానైష్ఠికాయ నమః (నిత్యము వ్రతదీక్షలో ఉండేవారు)

69. ఓం సర్వాత్మకాయ నమః (సర్వమూ తానే అయినవారు)

70. ఓం సత్యమార్గనిధయే నమః (సత్యమార్గమునకు నిధివంటివారు)

71. ఓం శాస్త్రవిజ్ఞాత్రే నమః (సకలశాస్త్ర విజ్ఞానము కలిగినవారు)

72. ఓం దైవానుగ్రహపాత్రాయ నమః (దైవానుగ్రహమునకు పాత్రులయినవారు)

73. ఓం శ్రీ లలితాపరాభట్టారికా కరుణాపాత్రాయ నమః (శ్రీ లలితాపరమేశ్వరీదేవి కరుణకు పాత్రులయినవారు)

74. ఓం నిత్య శివపూజాదురంధరాయ నమః (ప్రతినిత్యము శివపూజలో ఆరితేరినవారు)

75. ఓం చిదానందాయ నమః (చిదానంద స్వరూపులు)

76. ఓం ప్రజ్ఞాయ నమః (ప్రజ్ఞాన సంపన్నులు)

77. ఓం శివబాంధవాయ నమః (శివునికి బంధువు అయినవారు (శివునకు ఆత్మీయులైనవారు))

78. ఓం బాణలింగ ప్రతిష్ఠాపనాచార్యాయ నమః (ఏలూరులో శ్రీ ప్రణవపీఠంలో బాణలింగాన్ని ప్రతిష్ఠించినవారు)

79. ఓం భక్తోద్ధారకాయ నమః (భక్తులను ఉద్ధరించేవారు)

80. ఓం పరమసంతుష్టాంతరంగాయ నమః (సంతోషముతో నిండిన మనస్సుగలవారు)

81. ఓం అమృతహృదయాయ నమః (అమృతంవంటి హృదయం కలిగినవారు)

82. ఓం భావనామాత్ర మంగళప్రదాత్రే నమః (తలచుకోవడంతోనే మంగళములు కలిగించేవారు)

83. ఓం పరమాత్మనే నమః (గొప్ప ఆత్మకలవారు)

84. ఓం సదా మంగళాకారాయ నమః (నిత్యమూ మంగళమైన రూపం కలిగినవారు)

85. ఓం దివ్యగాత్రాయ నమః (దివ్యమైన శరీరం కలిగినవారు, అద్భుతమైన కంఠం కలిగినవారు)

86. ఓం అమృతవాచే నమః (అమృతంవంటి మాటలు కలవారు)

87. ఓం అష్ట శత సహస్రావధాన దక్షాయ నమః (అష్టావధానాలు, శతావధానాలు, సహస్రావధానాలు చేసినవారు)

88. ఓం హిందూధర్మపరిరక్షణాయ నమః (హిందూధర్మాన్ని పరిరక్షించేవారు)

89. ఓం సత్సంప్రదాయ పరిరక్షకాయ నమః (సత్సంప్రదాయాలను రక్షించేవారు)

90. ఓం చైతన్యస్వరూపాయ నమః (చైతన్యస్వరూపులు)

91. ఓం పరంజ్యోతిషే నమః (గొప్ప కాంతి కలిగినవారు)

92. ఓం భక్తజనామోదప్రదాత్రే నమః (భక్తజనులకు సంతోషాన్ని కలిగించేవారు)

93. ఓం ప్రత్యక్షదేవాయ నమః (కనిపించే దైవస్వరూపులు)

94. ఓం సుప్రసిద్ధప్రవచనకర్త్రే నమః (సుప్రసిద్ధమైన పురాణాల ప్రవచనకర్త)

95. ఓం తీర్థయాత్రాచణశీలినే నమః (తీర్థయాత్రలు చేయడమే లక్షణముగా కలిగినవారు)

96. ఓం జ్ఞానదీపప్రియాయ నమః (జ్ఞానదీపమును ఇష్టపడువారు)

97. ఓం మృదుభాషిణే నమః (మృదువుగా మాట్లాడేవారు)

98. ఓం బ్రహ్మతేజసే నమః (బ్రహ్మతేజస్సు కలిగినవారు)

99. ఓం సనాతనధర్మప్రియాయ నమః (సనాతనధర్మమును ఇష్టపడువారు)

100. ఓం సర్వజ్ఞాయ నమః (అన్నీ ఎరిగినవారు (లేదా) శివస్వరూపులు)

101. ఓం విశ్వగురవే నమః (విశ్వమునకు గురుస్థానంలో ఉన్నవారు, దక్షిణామూర్తి స్వరూపులు)

102. ఓం తత్త్వజ్ఞాయ నమః (తత్త్వమునెరిగినవారు)

103. ఓం సకల పురాణోపనిషత్ (పురాణ ఉపనిషత్) శాస్త్రస్వరూపాయ నమః (సకల పురాణములు, ఉపనిషత్తులు, శాస్త్రములే తన ఆకారముగా కలిగినవారు)

104. ఓం లోకహితాయ నమః (లోకమునకు హితులైనవారు)

105. ఓం ఇచ్ఛామాత్ర త్రిలోకదర్శకాయ నమః (కోరినంత మాత్రం చేతనే మూడులోకాలు దర్శించువారు)

106. ఓం శివపురాణానువాదకాయ నమః (శివపురాణమును అనువదించినవారు)

107. ఓం విప్రపోషకాయ నమః (విప్రులను పోషించువారు)

108. ఓం ప్రణవ స్వరూపాయ నమః (ఓంకార స్వరూపులు)

★★★★★★★★★

శ్రీ పద్మాకరసద్గురుదివ్యచరణారవిందార్పణమస్తు    బలం గురోః ప్రవర్ధతామ్    లోకాః సమస్తాః సుఖినో భవంతు